# వృశ్చికరాశిఫలితములు



**విశాఖ: 4పా॥ అనూరాధ: 1,2,3,4పా॥**
**జ్యేష్ఠ: 1,2,3,4 పాదములు**

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఆదాయం | - | 5 | వ్యయం | - | 5 |
| రాజపూజ్యం | - | 3 | అవమానం | - | 3 |

వీరికి సెప్టెంబరు 12 వరకు గురుడు 11ట సువర్ణమూర్తి. తదుపరి 12ట తామ్రమూర్తి. శని వత్సరమంతయు 2ట రజితమూర్తి, ఆగష్టు 17 వరకు రాహువు 10ట, కేతువు 4ట సువర్ణమూర్తులు, తదుపరి రాహువు 9ట, కేతువు 3ట లోహామూర్తులు.

ఈ రాశివారికి గురుడు వత్సరాది నుండి సెప్టెంబరు 12 వరకు లాభంలోను తదుపరి వత్సరమంతయు వరకు వ్యయంలోను సంచరించును. శని వత్సరాది నుండి జూన్ 19 వరకు కుటుంబస్థానంలోను జూన్ 20 నుండి వక్రముచే అక్టోబరు 25 వరకు జన్మరాశిలోను తదుపరి అక్టోబరు 26 నుండి వత్సరాంతము వరకు ధనూరాశిలోను సంచరించును. రాహువు వత్సరాది ఆగష్టు 17 వరకు రాజ్యస్థానము నందు తదుపరి వత్సరమంతయు భాగ్యంలోను సంచరించును. కేతువు వత్సరాది నుండి ఆగష్టు 17 వరకు అర్ధాష్టమం తదుపరి వత్సరమంతయు తృతీయంలో సంచరించును. ఈ రాశివారికి గురుని లాభరాశి సంచారం ధనలాభం, సంతోషం, శని కుటుంబస్థాన సంచారం - కుటుంబ హాని - ధనహాని - స్థానచలనం, వక్రంచే జూన్ 20 నుండి అక్టోబరు 25 వరకు జన్మరాశి సంచారం - ఆపదలు, అనారోగ్యం, రాహువు రాజ్యస్థాన సంచారం తగవులు, కార్యహాని, గౌరవభంగము, భాగ్యరాశి సంచారం ధనలాభం పుత్ర మూలక సుఖం, కేతువు అర్ధాష్టమ సంచారం ఆపదలు, మాతృవర్గ మూలక క్లేశములు, సుఖలోపం, తృతీయరాశి సంచారం సోదరమూలక క్లేశములు, దుఃఖము. ఆగష్టు 17 తదుపరి రాహువు కొంత మేరకు యోగించును. కేతువు యోగించదు. ఈ రాశివారికి మిశ్రమ ఫలితములు, సంవత్సర ప్రారంభములో గురుబలముచే కొంత బాగున్నను ఏలినాటి శని క్రుంగదీయును. ఆరోగ్య భంగం, స్థానచలనం, ధననష్టం విద్యార్థులు గ్రేడులను సాధించలేరు. ఉపాధ్యాయులు అధికారుల ఆగ్రహమునకు గురికావలసి వచ్చును. స్థానచలన ములు పొందెదరు. వ్యవసాయదారులకు రెండు పంటలు లాభించవు. న్యాయవాదు లకు, వైద్యులకు, వడ్డీ వ్యాపారులకు, ఫైనాన్స్, పౌల్ట్రీల వారికి, పాడి పరిశ్రమ, వృత్తి పనివారలకు నామమాత్ర ఆదాయము. జీవనము పరీక్షాకాలముగా నుండును.

telugucalendar.org

ఈ రాశివారికి అదృష్ట సంఖ్య - **'9'.** 1,2,3,4 తేదీలు సంఖ్యలు, ఆది, సోమ, మంగళ, గురువారములు కలసిన మంచిది. రాశివారికి వ్యయ గురు దోష నివారణకు శివాభిషేకములు జరిపించుట. దత్తాత్రేయ, శివస్తోత్ర పారాయణాలు జరుపవలెను. ఏలినాటి శని దోష నివారణకు మందపల్లిలో శివాభిషేకములు, తిలదానమీయవలెను. ఆంజనేయ, శివ స్తోత్ర పారాయణలు ఆచరించవలెను. శనివార నియమములు పాటించవలెను. రాహు, కేతు దోష నివారణకు సుబ్రహ్మణ్య, దుర్గా స్తోత్ర పారాయణలు, శుక్ర, మంగళవార నియమములు ఆచరించవలయును.

Copyrights to Gollapudi, TTD Relangi Tangirala - Sri Hemalambi Nama Samvatsaram 2017-2018 Rasi Phalalu. Read Disclaimer.